


# సింహం చేసిన సాహస యాత్ర

PRATHAM BOOKS

**Author:** Paro Anand
**Illustrator:** Avishek Sen
**Translator:** Radha Vishwanath

చదువుట దశ **3**

Scanned with CamScanner

ఒక రోజు వర్షం మొదలైంది. ఎంతకీ ఆగదు. ఆకాశం ధారలు కట్టి ఎంతగా కన్నీరు కార్చిందంటే, మబ్బులు మనుషుల గుండెల్లోకి చొరబడి, వారిని కూడా వాతావరణం లాగ ఏడిపించింది. అయినా వర్షం కురవడం ఆగలేదు.

అందరూ ఇళ్ళలోనే ఉండిపోయారు, చేసేపనిలేక, విసుక్కుంటూ. ''నేనేమైనా చెయ్యగలిగితే ఎంత బాగుండును'' గీతి సణిగింది. ''ఆసక్తికరమైనదేమి మనకీ జరుగదు'' అన్నాడు విక్కి.



Scanned with CamScanner

అమ్మ వారిని బయటకు వెళ్ళనివ్వలేదు కానీ, వారిని సంతోషపెట్టేందుకు వేడిగా కరకరలాడే పకోడిలు చేసిపెట్టింది. పిల్లలు కూడా బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పాలకూర, గోబీపువ్వు ముక్కలు తరిగి, సహాయం చేసారు.

పకోడీల రుచి అమోఘం. అందరూ వాటిని వేడిగా, పచ్చడి నంజుకుంటూ తిన్నారు. పిల్లలకు కడుపు నిండింది. మిగిలిన పకోడీలని అమ్మ మూతపెట్టి దాచింది. పొద్దున్నే చద్దన్నం, పెరుగుతో తినడానికి.



Scanned with CamScanner



పిల్లలు వెళ్ళి కిటికి దగ్గర నిలబడ్డారు. ''ఇలాంటప్పుడు జంతువులు, పక్షులు ఏం చేస్తాయో?'' గీతికి అనుమానం వచ్చింది.

''అన్నీ వాటి బోనుల్లోనే కూర్చుంటాయి.''




Scanned with CamScanner

‘‘అది కాదురా మొద్దూ నేను అడిగింది, అడవిలో వాటి గురించి, అడవుల్లో ఉండే పులులూ, చెట్ల మిదుండే పక్షులు, వాన వచ్చినప్పుడు ఏంచేస్తాయో.’’

‘‘వాటికైతే స్వేచ్ఛ ఉంది. కానీ జూ లో ఉండే జంతువుల సంగతి ఊహించు. వాటి పరిస్థితి ఎంత దుర్భరమో.’’







Scanned with CamScanner





అది నిజమే కూడా. జూ లో జంతువులకి బెంగగా, తిక్కగా ఉంది. పెద్దా, చిన్నా- అన్ని జంతువులకీ ఆవితడి వాతావరణం అస్సలు బాగుండలేదు. వాన పడిన కొద్దీ, అంతా జలమయమైంది.



Scanned with CamScanner



సింహం ఉండే ఆవరణ చుట్టూ
ఉన్న కందకం నీటితో
నిండిపోయింది. సింహం చూస్తూ
ఉండిపోయింది. సింహం ముసలిది.



Scanned with CamScanner




అది ఎప్పుడూ తన ఆవరణ దాటి ఎరుగదు. ఇలాంటి వర్షాన్ని అది ఎప్పుడూ చూడలేదు.

కందకంలో నీరు నిండి ప్రవహిస్తుంటే, తనుకూడా బయటికి వెళ్తే బాగుండును కదా అనిపించింది ఆ ముసలి సింహానికి. అటూ ఇటూ తిరుగుతూ వాసన చూసింది.

పరవాలేదు అనుకుంటూ, నెమ్మదిగా ఒక కాలు నీటిలో పెట్టింది. అప్పుడు గట్టిగా శ్వాస పీల్చుకుని, నీళ్ళలోకి దూకేసింది.



Scanned with CamScanner



మొదట్లో సింహం నీళ్ళల్లో మునిగింది. దానికి భయం వేసింది. ఊపిరి ఆడక చచ్చిపోతానని ఒక్క క్షణర అనిపించింది కాని అలా జరుగలేదు.

బలమైన ఆ సింహం తల నీటిపైకి వచ్చింది. నాలుగు పంజాలతో ఈదుతూ పోగా, గెడ్డం కింద గోడ తగిలింది.

ముందు పంజాలని గోడపై ఆనించి, ఒక్క దూకులో మొత్తం శరీరాన్ని గోడపైకి చేర్చింది ''అద్దిరబన్నా'' అంటూ.



Scanned with CamScanner

అంటే తన ఆవరణ దాటిందన్నమాట. అంటే స్వేచ్ఛ. తను చూసిన వందాలాది మనుషుల్లాగా స్వేచ్ఛగా ఈ ప్రపంచంలో నడవవచ్చు. ఇప్పుడు మృగరాజైన తను కూడా జీవితంలో సాహసాలు చేయగలదు.

రాత్రి చీకట్లో సింహాన్ని ఎవరూ చూడలేదు. ''జూ'' సిబ్బంది అందరూ నిద్ర పోతున్నారు. సింహం దర్జాగా నడిచింది, రాజులా అందరిని పరికిస్తూ. చడీ చప్పుడు లేకుండా పక్కనున్న ఆవరణలోకి తొంగి చూసింది.

ఉలిక్కి పడి నిద్రలేచిన భల్లూకాన్ని చూసి నవ్వింది. కనుసైగ చేసి మళ్ళీ నవ్వింది.



Scanned with CamScanner



సింహం అన్ని బోనుల్లోకి తొంగి
చూస్తూ ముందుకి సాగింది.
స్వేచ్ఛలో ఎంతటి సుఖముందో
కదా అనుకుంది. అంతలోనే
సింహానికి ఒక ఆలోచన తట్టింది.

అసలైన సిసలైన స్వేచ్ఛను
పొందాలనుకుంది. ''జూ'' నాలుగు
గోడల మధ్య దొరికిన స్వేచ్ఛ వల్ల
ఏం ప్రయోజనం?

అందుకే ప్రతీ బోను దగ్గర ఆగి త్రోవ
కనుక్కుంటూ సింహం ముఖద్వారం
చేరుకుంది.



Scanned with CamScanner




అక్కడ సింహానికి నరవాసన
వచ్చింది. జాగ్రత్తగా అక్కడున్న
చిన్న కిటికిలోంచి తొంగి చూసింది.

లోపలున్న ద్వార కాపరి తనని
బయటకు వెళ్ళనివ్వడని ఆ
తెలివైన సింహానికి తెలుసు.
అందుకే ఆ కాపరిని గమనిస్తూ కొద్ది
సేపు గడిపింది.

కాపరిలో చలనం లేదు. సన్నగా
గురక తీస్తున్నాడు. కాపరి
గాఢనిద్రలో ఉన్నాడని నమ్మకం
కలిగాక, సింహం నెమ్మదిగా, అతని
పక్కనించి ముందుకి
సాగిపోయింది.



Scanned with CamScanner




‘‘ఊ... ఊ...’’ కాపరి నిద్రలో మూలిగాడు. భయంతో సింహం గర్జించినంత పనిచేసింది. కాని తమాయించుకుంది. ఒక్క క్షణం వేచి చూసింది. అపాయం లేదని నిర్ధారించుకుని అడుగు ముందుకి వేసింది. తనకి విమోచన కలిగింది.

జీవితం లో మొట్ట మొదటిసారిగా స్వేచ్ఛ పొందింది. సింహం నడుస్తూ పోయింది. నల్లగా, తడిగా అనంతంగా కనిపిస్తున్న రహదార్లపై సాగింది. ఎత్తుగా ఉన్న భవనాలని ఆశ్చర్యంగా పరికించింది.

రోడ్డువారగా వీలైనంత పొడి ప్రదేశాన్ని ఎన్నుకుని గుమిగూడి నిద్రిస్తున్న మనుషుల్ని వాసన చూసింది. ఒక చిన్న పిల్లాడికి మెలకువ వచ్చింది.




Scanned with CamScanner



చిరుగుల దుప్పటిలోంచి బయటికి
చూసి ''నాన్నా, సింహం
తిరుగాడుతోంది,'' రహస్యంగా
చెప్పాడు. ''అవునవును,''
నిద్రలోనే గొణిగాడు తండ్రి.
''అదేపోతుందిలే, నువ్వు నిద్రపో.''



Scanned with CamScanner




సింహం సాగి పోయింది.
తనజన్మలో ఇంత దూరం ఎప్పుడూ
నడవలేదు ఆ సింహం.

ఇప్పుడు అది బజారు చేరుకుంది.
దుకాణాలన్నీ మూసి ఉన్నాయి,
అందరూ నిద్రిస్తున్నారు.

సింహం అద్దాలలోంచి కనిపిస్తున్న
మెరిసే వస్తువుల్ని ఆశ్చర్యంగా
చూసింది.



Scanned with CamScanner

ఇంకా ముందుకి సాగింది. ఇంకా ఇంకా నడిచింది. అలా నడవగా నడవగా, సింహం అలిసిపోయింది. వానలో తడిసిపోయింది. బాగా ఆకలి వేసింది. అప్పుడే సింహానికి ఘుమఘుమలాడే పకోడీల వాసన వచ్చింది. జీవితంలో ఎప్పుడూ అలాంటి కమ్మటి, నోరూరించే వాసన ఎరుగదు ఆ సింహం.

హు! హు! హు! ముక్కుతో వాసన పీలుస్తూ, అది వస్తున్నవైపుకి నడిచింది సింహం. గీతి, విక్కీల గది కిటికిలోంచి లోపలికి ఉరికింది. మెత్తటి వెచ్చటి పక్కలపై నిద్రిస్తున్న పిల్లల్ని చూసింది.

వాళ్ళ పక్కగా దూరి పడుకోవాలనిపించింది సింహానికి. కాని ముందు ఆ సువాసన ఎక్కడ్నించి వస్తుందో తెలుసుకోవాలి కదా. హు! హు! హు!



Scanned with CamScanner

వాసన పసిగట్టగలిగిన సింహానికి పకోడీలు ఇట్టే దొరికిపోయాయి. క్షణంలో వాటిని తన పదునైన పళ్ళకి బలి చేసేసింది ఆ సింహం. ఏమా రుచి! తనకి రోజూ అందే కంపు కొట్టే పచ్చిమాంసంతో పోలికే లేదు.

కరకరలాడే పకోడీలు చాలా నచ్చాయి సింహానికి - పళ్లాన్ని శుభ్రంగా నాకి వదిలింది సింహం.





Scanned with CamScanner


ఇప్పుడిక పడుకోవాలి. పిల్లల గదిలోకి తిరిగి వెళ్ళిన సింహం, ముందు విక్కీ పక్కలోకి దూరుదామనుకుంది. కాని అంత పెద్దిసంహానికి ఆ మంచం చాలా చిన్నదైంది. గీతి పక్కన సర్దుకుందామనుకుంది. కాని ఈ మంచం కూడా చాలా చిన్నది. అందుకని సింహం వాళ్ల మంచాల కిందకి దూరింది. ఆక్కడ సింహానికి చోటు సరిపోయింది. వెచ్చగా బాగుంది.

ఇట్టే మంచి నిద్రలోనికి జారుకుంది సింహం.





Scanned with CamScanner



పొద్దున్నే నిద్ర లేచిన అమ్మకి దాచి ఉంచిన పకోడీలు కనిపించలేదు.

''విక్కీ, గీతి, రాత్రి మళ్ళీ పకోడీలు తిన్నారా మీరు?'' ''లేదమ్మా, తిన్లేదు'' పిల్లలు చెప్పారు.

''మిరే తిని ఉంటారు. మీరు కాక ఇంకెవరు తింటారు? నాతో అబద్దాలు చెప్పకండి.'' ''అదా, అది.. సింహం తిని ఉంటుందమ్మా.''



Scanned with CamScanner



‘‘సింహం తినడమేమిటి గీతి? పిచ్చిగా మాట్లాడకు.’’

‘‘అదేం పిచ్చిగా మాట్లాడటం లేదు ’’ విక్కి అడ్డు చెప్పాడు.

‘‘మా మంచం కింద ఒక సింహం ఉది.’’

‘‘ఏమిటి?’’ అమ్మ గావు కేక పెట్టింది. ఒక్క పరుగులో పిల్లల గదిలోకి వెళ్ళింది, మంచం కింద చూడటానికి. చూసింది, కాని అక్కడ సింహం లేదు. ‘‘సింహం ఏదర్రా,’’ అమ్మ కోపగించుకుంది.

‘‘నన్ను ఊరికే భయ పెట్టారు. ఇక్కడ సింహం లేదు, ఏమీ లేదు.’’



Scanned with CamScanner

''ఇంతకు ముందు ఉండేది అమ్మా'' పిల్లలు పట్టుదలగా అన్నారు.
''కావాలంటే చూడు, తివాసి మీద సింహం పంజా గుర్తులున్నాయి.''
''మా పక్కలు ఎలా తడిసి ఉన్నాయో చూడు.''
''నా దుప్పటి మీద సింహం జుట్టు.''






Scanned with CamScanner



అమ్మకి వారి మాటలు నమ్మక తప్పలేదు. కాని ఎంత వెతికినా, సింహం మాత్రం కనిపించలేదు. ఎందుకోతెలుసా? మంచి నిద్రపోయి లేచిన సింహం, ఎలాంటి గొడవ పెట్టకుండా తన ఆవరణకి తిరిగి పోవాలని నిశ్చయించుకుంది.





Scanned with CamScanner



అందుకే, తెల్లారగానే బయటికి జారుకుంది. సింహాన్ని ఎవరూ చూడలేదుగాని, రాత్రి చూసిన చిన్న పిల్లాడు మాత్రం లేచి సింహాన్ని ప్రేమగా నిమిరాడు.

''ఈ పెద్దాళ్ళు పిల్లల మాటలు నమ్మరు కనుక నేను, సింహం రాత్రి ఇక్కడ తిరుగాడిందని ఎవరికీ చెప్పను'' అనుకున్నాడు.



Scanned with CamScanner

జూ కి తిరిగి వచ్చిన సింహం, ఇంకా నిద్రపోతూనే ఉన్న కాపరి పక్కనించి లోపలికి ప్రవేశించి, కందకంలోంచి ఈదుకుంటూ తన ఆవరణ చేరుకుంది.

రాత్రి తను చేసిన సాహసానికి అబ్బురపడింది. కాని, తిరిగి తన ఇంటికి చేరినందుకు ఆనందపడింది కూడా. వాన వెలిసిన వెంటనే విక్కీ, గీతి జూకి వెళ్ళారు. సింహం ఆవరణ ఎదురుగా నిలబడి గుసగుసలాడుకున్నారు.



Scanned with CamScanner



సింహం కూడా వారిని
గుర్తుపట్టినట్టుంది. ఎందుకంటే,
తన చిన్ని నేస్తాలకి పలకరింపుగా
గళం విప్పి గర్జించింది.



Scanned with CamScanner

ఈసారి ఎప్పుడైనా కుంభవృష్టిగా వాన పడితే, సింహం మీ ఇంటికి రావచ్చు. అందుకని అలాంటి రోజుల్లో మంచి కరకరలాడే పకోడీలు చేసి సింహం కోసం సిద్ధంగా ఉంచడం మర్చిపోకండేం!


ఈ కథ దాదాపు నిజం. ఒకసారి, రాజస్థాన్ లోని జైపూర్‌లో పెద్ద వర్షం పడినప్పుడు, జూ లోని సింహం యొక్క ఆవరణ చుట్టూ ఉండే కందకంలో నీరు నిండిపోయింది. సింహం నిజంగానే ఈదుకుంటూ బయటికి వచ్చి, జూ అంతా కలియ తిరిగింది.

తడిసి ముద్దై పోయిన సింహం టిక్కెట్లు అమ్మే గదిలోకి వెళ్ళి కూర్చుంది. మర్నాడు ఉదయాన్నే దాన్ని మళ్ళీ పట్టుకుని దాని ఆవరణకు చేర్చారు. అందుకే, ఆ సింహానికి ఊరంతా తిరిగిన అనుభవాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో ఈకథ రాసాను.



Scanned with CamScanner

(నిజం చెప్పాలంటే, ఆ రోజు కొన్ని మొసలి పిల్లలు కూడా తమ ఆవరణ నుంచి బయటికి ఈదుకుంటూ వచ్చేసాయి. కాని అది మరొక కథ. మరొక రోజు చెప్పుకుందాం.)





Scanned with CamScanner